గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ౧౮ హైదరాబాదు దక్కన్ తారణ సం. ఆషాఢ శు. ౧౨ సోమవారము సంచిక ౧౮

ఎనెక్ష్ హౌసులో చర్చలు

స మా వే శ ం

కె యిక్ తీవ్రముగా

మట్టడింపబడినది

టోజోదళం ధ్వంసమైంది

చైనా మలయా, సింగాపూరు మరియు బర్మా యుద్ధంలో పాల్గొన్న జపాను గావ దళాన్ని జనరల్ స్టిల్వెల్ గారి చైనా-అమెరికా బలాలు, ఉత్తరబర్మాలో జరిగిన పోరాటంలో ధ్వంసం చేసినవని ఉత్తరబర్మా యుద్ధవిలేఖరి తెలుపుచున్నారు.

మిత్రదళాలు ముఖ్య జర్మన్ దళాలను ఎదుర్కొన్నవి

జర్మనుబలాల ఒక ముఖ్యస్థావరముగు కేయిక్ మూడుదిక్కుల నుండి మట్టడింపబడ్డది. ... దక్షిణదిక్కున గొప్పట్యాంకుదళాలు మరియు ఉత్తరాన ఇతరదళాలు తీవ్రదాడులు జరుపుచున్నవి. కాలమానము జర్మనులకు అనుకూలముగా ఉన్నది. పెద్దవర్షములు, భూతలదళాల ముందుకు సాగనిచ్చుటలేదు. మేఘములు కిందివరకు వచ్చుటచేత విమానదాడిలో ఆటంకములు కలుగుచున్నవి.

ఈ ప్రాంతములో జర్మనులు, ధ్వంసంచేయబడిన మార్గములు, వంతెనలు మొదలగువాని మరమ్మతు చేసికొనుచున్నారు, అయినను యుద్ధరంగములో మిత్రదళాలు అవిచ్ఛిన్నముగా సాగుచున్నవి. జనరల్ మాంటిగోమరీ దళాల ఒత్తిడి తీవ్రతరముగుచున్నది. సాయుధబలాలు మాల్టాపైన ఒక మైలుదూరములో మాత్రమే యున్నవి. ఓర్నే కు సుమారు ౪౦౦౦ గజముల దూరములో నున్నవి. ఓడరేవు నదిపైనుండి గుండ్ల వర్షము ఏకధాటిగా కురిపించబడుచున్నవి.

జనరల్ ఐసెన్‌హోవర్ అతిముఖ్యమైన సమావేశములో ... రెండవ యుద్ధరంగ సర్వసైన్యాధికారులందరును పాల్గొని ... ప్రధాని చర్చిలుగూడ పాల్గొనెను.

జర్మనీ ఒప్పుకొన్నది

తాజీర గమనదళి బావుతే నుండి; మిత్రరాజ్య దళాలు గుండ్లదెబ్బల ధాటికి ... జర్మను దళాలు కొన్ని కిలోమీటర్లు వెనుకకు జరుగక తప్పినది గాదు అని జర్మను వార్తాసంఘము ప్రకటించినది.

జర్మను వార్తాసంఘ యుద్ధవిలేఖరి కారల్ క్రూస్నర్ తెలిపిన వార్తప్రకారం ట్రాసిమెనో సరస్సుకు పడమటి భాగమున జర్మను దళాలను మిత్రదళాలు ఛేదించినవి.

నిర్బంధము

హైదరాబాదు హిందుప్రజామండలి ప్రచారకు లగు శ్రీ నాగోజీరావు రేణాపూర్కరుగారిపై హైదరాబాదు ప్రభుత్వమువారు రక్షణశాసనమును ప్రయోగించి రేణాపూరునందు ౨౩ జూన్ నాడు నిర్బంధించిరి.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహిళా మహాసభ

హైదరాబాదు

గడచిన మహిళాసభానంతరము ౨౧ బుధవారము రధనాడు ఆహ్వానసంఘసభ్యులు, స్థాయి సంఘసభ్యులు ప్రతినిధులు ప్రతాపగిరి కోటలో సమావేశమై నూతన స్థాయిసంఘమును ఎన్నుకొనిరి.

దీనితర్వాత ఏకవర్ష ప్రణాళికను శ్రీమతి రంగమ్మ ఓబల్ రెడ్డిగారు ప్రవేశపెట్టగా అందరూ ఆమోదించిరి.

ఈసభలోని తీర్మానములన్నింటినీ ప్రభుత్వశాఖ వారికిపంపుటయైనది. రేషనింగ్, సప్లయింగ్ పోలీసుశాఖవారికి ఎలెక్ట్రిసిటీ, పెట్రోలు సప్లయి వారికిని ప్రతినిధులకును కృతజ్ఞతావందనములు తెలిపిరి.

నూతనస్థాయిసంఘ ఎన్నికలు

అధ్యక్షురాలు: శ్రీరాణి లలితాదేవిగారు

ఉపాధ్యక్షురాండ్రు: శ్రీమతి రంగమ్మ ఓబల్ రెడ్డిగారు, శ్రీయెల్లాప్రగడ సీతాకుమారిగారు శ్రీరాణి ఆలిపేలి మంగతాయారమ్మగారు

కార్యదర్శిని: ప్రభావతినాయుడుగారు

సహాయకార్యదర్శులు: నిమ్మగడ్డ సత్యవతమ్మగారు, అరుట్ల కమలాదేవిగారు

సభ్యులు

హైదరాబాదు--

శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారు, కళ్యాణట్లసరస్వతమ్మగారు, సంఘం లక్ష్మీబాయమ్మగారు, రాపాక ఫిరోజాబాయిగారు, సుమిత్రాబాయి పర్వాడు.

కుమారి పద్మావతీదేవి గురుగుంట, హిమాయతునగరం, కుమారి భారతీదేవి; సికింద్రాబాదు శ్రీమతి ముత్యాల వెంకటకృష్ణయ్యగారి సతీమణి సికింద్రాబాదు, నిమ్మగడ్డ సీతాబాయిమలకపేట, నిమ్మగడ్డ సీతాబాయి మలకపేట గత్నాబాయి ఫీల్ ఖానా, యస్ యక్ష పద్మావతి గొల్లకిటికి, కృష్ణాబాయి యాఖుత్ పూరా,

జిల్లాలు--

శ్రీకనకరత్నమ్మగారువరంగల్, అనంతరామమ్మగారు, ఆరవపల్లి సత్యవతీదేవి ఖమ్మంమెట్టు. దిట్టకవి సుగుణాదేవి మానకోట, అరుట్ల కమలాదేవి, పులిజాల కమలాదేవి, మాధవరంపద్మాబాయిగారలు నల్లగొండ, లలితాదేవి, శశిరేఖాగారలు సూర్యాపేట, ఆర్. సీతాదేవిగారు అత్రాపుబల్లా.

కార్యకారిణిసభ

అధ్యక్షురాలు:- శ్రీరాణి లలితాదేవిగారు

ఉపాధ్యక్షురాండ్రు- శ్రీమతి రంగమ్మ ఓబల్ రెడ్డిగారు, యం. సీతాకుమారిగారు, శ్రీరాణి ఆలివేలి మంగతాయారమ్మగారు

కార్యదర్శినులు- ఎం. ప్రభావతి నాయుడుగారు అరుట్ల కమలాదేవిగారు, నిమ్మగడ్డసత్యవతిగారు

ఇతర సభ్యురాండ్రు- సంఘం లక్ష్మీబాయమ్మగారు, కళవకుంట్ల సరస్వతమ్మగారు, కనకరత్నమ్మగారు, రావి. సీతాదేవిగారు

గోలకొండ పత్రిక
శ్రీ రక్తాక్షి సం॥ ఆషాఢ శు॥ ౧, సోమవారము

తుంగభద్రా వివాదము

ముప్పయి ఏండ్లనుండి మద్రాసులో ఆందోళనం జరుగుతూనే ఉన్నది. తుంగభద్రకు ఆనకట్టవేసి కాలువలుతీస్తే రాయలసీమ కరువు కాస్త తగ్గుతుందని అందరూ అంటూవచ్చినారు.

సింధురాష్ట్రపు ఎడారిలో కాలువలు తీసిరి సక్కరు ఆనకట్ట కోట్లవ్యయంతో ఏర్పడెను. నిజాంసాగరేర్పడెను. కావేరి బంధింపబడెను. మూసీని కూడా దేశరక్షణార్థమై డిటిన్యూలను బంధించినట్లుగా బంధించివేసిరి. ఇంకా ఎన్నెన్నో కెనాలులు నిర్మాణమయ్యెను. కాని నెత్తిన నోరుపెట్టుకొనిఅరిచీ అరచి కోరిన తుంగభద్రను ఎవ్వరున్నూ అడుగరు.

అడుగరంటే ఏమీ పట్టించుకోరన్న మాటకాదు. బాగా కాగితాలమీద స్కీములు వ్రాసి వ్రాసిఅల్మారీలు నింపినారు. పత్రికలలో ఏమేమో వ్రాసిపెట్టినారు. పెద్దగ్రంథాలు అచ్చుకొట్టి ఆఫీసులకొరకుమాత్రమే అని దాపెట్టుకొన్నారు. కాని కాగిదాలమీద వ్రాస్తే పెద్ద పెద్ద గ్రంథాలు అచ్చుకొట్టితే, రాయలసీమ కరువు తీరిపోయినట్లా?

అంతటితో వ్యవహారం ఆగలేదు. ఇందు నలుగురు భాగస్థులేర్పడినారు. మైసూరు హైద్రాబాదు మద్రాసు బొంబాయి నలుగురున్నూ సొహాబ్ రుస్తుమ్‌ల వలె సుందోపసుందులవలె పోరాడుతూ వచ్చినారు. బహుశా అందరిలో తక్కువ భాగం హైద్రాబాదుదే నేమో సాధారణంగా చిన్నభాగస్థుడే ఎక్కువ తగవులాడ్తాడు. తక్కిన ముగ్గురి కొట్లాటమనకు తెలియరాలేదు. కాని హైద్రాబాదు భాగస్థుడుమాత్రము పెద్దగా "లొల్లి" పెట్టుచునేయుండినాడు. మన పెద్ద ఇంజనీయర్ నవాబ్ అలీనవాజుజంగు బహాదరుగారు పక్కా పదార్ పోలముల్కీ. వారు ఈ ౭ ఏండ్లలో రెండుమాటులు తమ పదవికి యీవివాదంమీదనే స్వస్తిచెప్పియుండిరి.

గతవారం మద్రాసునుండి మైసూరునుండి ఆ ప్రభుత్వాల ప్రతినిధులు మన హైదరాబాదుకు వేంచేసిరి. మనతోవివాదంలేకుండా పరిష్కారం చేస్కొని వెళ్లినారనిన్నీ, కర్నూలు వద్దనేమో మల్కాపురం అనే గ్రామంవద్ద యికపని మొదలుపెట్టుతారనిన్నీ పత్రికలలో వార్తలు ప్రకటించిరి- పరిష్కారాలెన్నోమారులైనట్లున్నూ వింటిమి. మరల భాగస్థులు తిరుగబడినట్లున్నూ వింటిమి. ఇది తిరుగులేని పరిష్కారమన్నట్లేనా?

అంతా సరేకానీ, ఈ కథ ంతా యేమిటీ అని ప్రజలు తెలుసుకొను కుతూహలం కలవారై యున్నారు. ఏప్రభుత్వంవారు కానీయింతవరకుఅస్సలువిషయాలేమిటో స్పష్టముగా తెలిపియుండలేదు. అందరి ముచ్చటతో మనకంతగా అవసరంలేదుకాని హైదరాబాదురాష్ట్రం హద్దువరకు మేము తెలుసుకోన గోరుతున్నాము. ప్రభుత్వమువారు విపులముగా వెంటనే ఒక లఘుపుస్తకం ముల్కీభాషలలోను ఉర్దూ ఇంగ్లీషులోను ప్రకటించగలరు. అందీ [illegible] తెలుపగలరు.

హైద్రాబాదు భాగానికిఖర్చెంత? నీరెంత?ఖర్చుకు తగినట్టి నీరువచ్చునా? దానికితగిన ప్రతిఫలంవచ్చునా? ఏమివడ్డీ గిట్టుబాటుగునని అంచెనావేసినారు? ఎన్నికాలువలు తీస్తారు. జలవిద్యుత్తుకై ఎన్ని జలపాతాలునిర్మించుతారు అదెంత దూరము సప్లయిఅగును, దానికిరాబాడియుమేపాటిది?కాలువలు ఏయేతాలూకాలలో ఏయేగ్రామాల మీదుగా ప్రవహించును? ఎంతపొడవు కాలువలుండును. అనీరు తుదకెక్కడ సమాప్తి అగును? నిజాంసాగరు క్రింద తరీకియోగ్యంకానందున రైతులను బలవంతపెట్టితే ఒకటిన్నరలక్ష ఎకరాల భూమిలి ఒక ఆర్మూరు తాలూకాలోనే కొన్ని వేలెడ్లక్రిందట రైతులురాజీనామా పెట్టిరని వింటిమి.అకథ యీతుంగభద్ర క్రింద మళ్ళీ జరుగదుకదా! కాలువక్రింది భూములకు నీటిపన్నా లేకతరీపన్నా ఏమినిర్ణయించినారు.

కాలువలు తీసేస్థలాన్నిబట్టి రాయచూరులోని రెండుమూడు తాలూకాలలో (అలంపూరుతోసహా) గద్వాల ఇలాఖాలో, కాలువలు పోవునట్లు కనిపించుచున్నది ఈ తాలూకాల భూములు రేగడి భూములు, తరీచేసేదానికి పనికిరావు అట్టి భూములలో తరీనిర్బంధము చేస్తే భూములుచెడును. లాభముండదు. రైతులు భూములు వదులకుంటారు.కావున ప్రభుత్వమువారు తమప్లానులేవోఅన్ని స్పష్టముగా రైతులకు తెలిసే ఆట్లుగా యిప్పుడే ప్రకటించుట చాలాఅవసరం.

ఈనిర్మాణం ఎన్నేండ్లకు పూర్తిఅగును ఇతర భాగస్థులెంతవ్యయం చేయగలరు. వారికెంత నీరుదొరుకును. ఇట్టివివరాలన్నీ ప్రకటింతురు గాక. ఇది చాలా ముఖ్యమైనవిషయం. దీనిని దాపరికంలో ఉంచరాదు.

తీర్మానము

ఈ సంవత్సర ౫ కాన్ఫరెన్సు కమిటి నియమించిన ప్రకారము మహబూబ్‌నగరము జిల్లాకమిటి నూతన ఎన్నికలు జరిగినవి, ఎన్నికలలో అన్ని తాలూకాల ప్రాతినిధ్యములేదని, మహాసభనియమావళియొక్క (3౮)వ సూత్రము ప్రకారము విరుద్ధమనే నెపమున జిల్లా సంఘాధ్యక్షులు, నూతన ఎన్నికలను రద్దుచేసినారు- తమపరిస్థాయి సంఘ ఎన్నికలుగూడ క్రమపద్ధతిని ప్రతినిధులను తెలుపక పోవటము వలన జరుగ వలసి యున్నది కావున జిల్లాకమిటి మరల ఎన్నుకొనబడుటకును, మరియు స్థాయిసంఘ ఎన్నికలు జరిపించి జిల్లా కమిటియొక్కయు స్థాయిసంఘము లోటుబాటు తీర్చుటకై యీమహాసభవారు మహాసభాధ్యక్షులవారిని కోరుచున్నారు-

రావి, నారాయణరెడ్డి.

ప్రకటన

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునది ఏమనగా ఆర్.గోకుల్ దాసు యెలక్ట్రికల్ కంట్రాక్టర్‌గార్కి ఇవ్వబడిన ౧౩౪౩ ఫ బాబతు యెలక్ట్రికల్‌కంట్రాక్టరు లైసన్సు రద్దుచేయబడినది. అందువలన వారు ఏవిధమైన యెలక్ట్రికు పనులు చేయుటకు అర్హులుకారు. వారిచేతనే గాని, లైసన్సుపొందని ఏయెలక్ట్రికల్ కంట్రాక్టరుచేతనే గాని యెలక్ట్రికు పనులు చేయించువారిని ఖానూను ప్రకారము చాలాను చేయబడును.

సంతకము

యక్ భవునాని యెలక్ట్రికల్‌ఇన్‌స్పెక్టరు మరియు సెక్రటరి లైసన్సింగుబోర్డు సర్కారె ఆలీ.

నవ్వుకుంటే తగవులాట పంచాయతి చెప్పి నందుకు వధ

తా॥ ఆకశెట్టిపేట జిల్లాఆదిలాబాదు గోదాకు ఎదురుగావ బట్టలవర్తకుని దుర్మరణము.

చఎర తీర్ ౧౩౫౩సాలు సోమవారము రాత్రి ౧౧ గంటలకు అనాచు చుట్టుపట్టుగ్రామాల రైతులు సర్కారిజొన్నలు తీసుకవచ్చి గోదాము ముందు కుర్చుండిరి. సాయంత్రి సమయమున హబీబ్ అబ్దుల్ ఖాదర్ అనే అరబు అతడు ఆమార్గముగా పోవుచుండగా అరైతులు తమయింటి వ్యవహారములగూర్చి మాట్లాడుచు నవ్వుచుండిరి. ఇదిఅతడు చూచి తన్ను పరిహసించుచున్నట్లు భావించి వారలలో ఒకరిని కొట్ట నారంభించెను. అంతలో జరగా వెంకటయ్య అనే మార్వాడి నీకు తగవుమాన్పు దానికైనూ నెరుచున్నన్న అనేగోదాము వీజంటును పిలువనంపెను- అతను సమ్మతియముతో సుభోదచేతగవు మాన్పుచుండగా ఈఅరబ్బు ఆకస్మికముగా అతనిపైబడి విపరీతముగాదెబ్బలు కర్రతో కొట్టి అంతటితో తృప్తిపడక ఇంటియా తోపోయి చంపెను. ఈయనమరణము వలనచాలా మంది ప్రజలు పరితపించుచున్నారు. పరోపకారమునకై ప్రాణములు బలియిచ్చిన యీమహానుభావుని ఆత్మకు భగవంతుడు శాంతి నొసంగుగాక యని ప్రార్థించుచున్నాము.

ని. రా. ప్రజాపక్ష విద్యామహాసభ

౧౪-౯-౫౩ నాడు జరిగిన హైదరాబాదు ఆహ్వానసంఘ సమావేశమునందు ఈక్రిందివిధముగా ఎన్నికలు జరిగెను. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీబూర్గుల రామకృష్ణారావుగారు. (బి. ఎ. ఎల్ ఎల్ బి. హైకోర్టు వకీలు)

కార్యదర్శులు- శ్రీయుతులు, రామచంద్రరావు. ఆరు, కృష్ణాచారి జోషి ఎమ్. ఏ, రావుగారలు.

కోశాధికారి- శ్రీ నాయశేషరావు, నాయకగారు.

పై మహాసభకు శ్రీ లక్ష్మణరావు,గారు బి, ఎ ఎల్. ఎల్. బి. హైకోర్టువకీలు గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి మరియు ౧౯, ౨౦, ౨౧ సెప్టంబర్ ౪౪ తరిఖులు ౧౪, ౧౫, ౧౬ ఆబాన్ ౫౩ఫస్లిలో పైమహాసభా సమావేశము జరుపుటకు నిశ్చయించనైనది.

ఆంధ్రమహాసభ చందపట్లు

తాలూకా సూర్యాపేట

తేది ౨౦-౯-౫౩

మాగ్రామములో చందా- ౬-౫౩తేది ౩ గంటలకు నేలనాపసయిటి ద్వారా ధాన్యము అమ్ముటకు దుకాణముఏర్పాటుచేయబడి దానిద్వారాప్రజలకు జొన్నలుసరిపోను నొసగబడుచున్నవని తెలుపుటకు సంతసించుచున్నాము యీగ్రామమే కాక ఈ గ్రామ ముహాల్కాక్రి దయెన్న గ్రామాలకుకూడా పక్రియము గాసప్లయి తుమున్నవి,

మృగశిరకార్తె వెళ్ళి ఆరుద్రకార్తెలో చందా ౯-౫౩తేదిన కొద్దిపాటి వర్షము పడినది. దానివలన విత్తనములు పేయుటకుగూడా వీలులేకు పెసలు వేయుటకు తాతకాలించినది. వర్షములేకుండా కాలము మించుచున్నది అంతవల్లరైతులు చింతిల్లుచున్నారు

ఇట్లు

డి. కస్తూరి రంగారావు అధ్యక్షుడు

...గర జిల్లాసంఘం
కమిటీకట్టు లెవరి కప్పగించవలెను?

ఆంధ్రమహాసభ జరుగుటకుపూర్వమే ఆయాజిల్లాసంఘముల ఎన్నికలు జరుగవలసియుండును. కొన్నికారణములవలన మహబూబునగరము జిల్లాసంఘము ఎన్నికలు జరుగలేదు. ఈవిషయమున ఆంధ్రమహాసభాధ్యక్షులకును, మహబూబునగర జిల్లా సంఘ మాజీ అధ్యక్షులకును జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు ప్రకటనార్థము మాకంద జేయబడినవి. అవి ఈక్రింద పొందుపరుపబడుచున్నవి.

హైద్రాబాదు
౧౪-౯-౫౩

శ్రీమందుముల రామచంద్రరావుగారిసముఖమునకు

ఆర్యా!

నమస్కృతులు.మీ లేఖ దిం౧౭-౯-౫౩ తేదీంది జిల్లా కమిటీచార్జి ఒప్పచెప్పుకొనే అధికారం నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లాకమిటీకే ఉంటుంది గాని ఎన్నికబడితే వారికీరాదు- అని మీరు అభిప్రాయపడ్డారు- ఇట్టి అభిప్రాయమునకు అవకాశమే లేదని నావిశ్వాసము-

మహాసభ ఆజ్ఞను శిరసావహించవలసిన బాధ్యత నాయందున్నది. జిల్లాకమిటీ ఆఫీసు నాయధీనమునందు లేనిదే నేను మహాసభతీర్మానాన్ని అమలుపర్చు ఎన్నికల కార్యక్రమము జరిపించలేదుగదా? అందుచేతనే మీనుండి ఆఫీసుచార్జి తీసుకొని నాకప్పగించుటకై మహబూబునగరం జిల్లా కార్యకర్తయగు శ్రీ అందుగుల తిర్మలరావుగారిని నియమించితిని- గనుక 'అధికారములేని నాకికి చార్జి నప్పగించటము' అను ప్రశ్నయే ఉత్పన్నించదు-

ఈ ఆఫీసు ఒప్పగించేసమయ (౧౧)వ ఆంధ్రమహాసభ తీర్మానానికి సంబంధించినదే కాకుండా మీయొక్క తటస్థవిధానానికిగూడా సంబంధించినదైయున్నది, నూతనజిల్లా కమిటీఎన్నికలు జరుగకపోవుటచే, పాతజిల్లా కమిటీ వుంటుందని అంగీకరించినా. పాతజిల్లా కమిటీయందలి అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు తటస్థవైఖరి అవలంబించినందువల్లనే వారు అధికార పదవులలో లేదనే భావిస్తున్నాను: అట్లుగాక వీరందరు తటస్థ వైఖరి లేదనియైనా, లేక వైఖరిని వదలుకున్నారనియైనా తెలిపితే సంతోషిస్తాను- అట్లుగానిచో అధికారపదవులలోనివారు జిల్లాకమిటీ ఆఫీసునుమాత్రమే తమ ఆధీనమునందుంచుకొనుటకు వీలులేదని నాఅభిప్రాయము- ఇదివరకే జిల్ల కమిటీఆఫీసు స్థాయిసంఘమునకు అప్పచెప్పవలసియుండెను-

ఈవిషయమున మీ "అవినీతి ఆనేసందేహము బాధించవలసిన అవసరమేలేదని నాదృఢవిశ్వాసము- గావున శ్రీ అందుగుల తిర్మలరావుగారికి ఆఫీసుచార్జి యిప్పించినచో కృతజ్ఞుడను- చిత్తగించగలరు-

విధేయుడు

రావి నారాయణరెడ్డి

ఆంధ్రమహాసభాధ్యక్షుడు

నోటు: —నియమావళి అచ్చుకపంపినాము- ప్రతులు వచ్చినవెంటనే తమకుప్రతిని పంపగలము.

... ...

కుల్సుంపూరా దేవు, హైద్రాబాదు
౨౦-౯-౫౩

ఆంధ్రమహాసభాధ్యక్షులగు

శ్రీయుత రావి నారాయణరెడ్డిగారి సన్నిధికి,

ఆర్యా! నమస్కారములు

మీరుపంపిన ౧౪-౯-౫౩ ఫ, నాటి లేఖ అందినది. అందులోని ముఖ్యమైనరెండుభాగాలు విషయమున నాకు తెలుపవలసివచ్చినది.

లేఖలోని (౩) వభాగములో మీరుమా తటస్థవిధానాన్ని ఎత్తుకొన్నారు, మాతటస్థవైఖరిని చార్జియిచ్చుటకు మీరుఅనవసరముగా జతపరచినారు మా తటస్థ విధానానికి మీరు చేసినఅర్థము విపరీతమైనది. తటస్థవైఖరి అనుసరించియు అధికారపదవులందుండిన కార్యబాధ్యతలను మేమువదలక బాధ్యతారహితముగా వర్తించలేదనుట గతి వారు అంగీకరింపవలసి యుంటుంది. అధ్యక్షులోనే తటస్థవిధానము నిర్ణయమైన తరువాతకూడ, సుమారు మూడు నెలలు అధికారవిధులను నిర్వహించుచూ ఎన్నుకొనబడిన స్థానిక కమిటీలకు స్థాయిసంఘ అధ్యక్షులకు మీరు క్రమపద్ధతిన చార్జి వప్పగించడైతిని. మహబూబునగర జిల్లా కమిటీవిషయమున మీరు అసాధారణపద్ధతి అవలంబించినందున మాకుఏర్పడిన నైతిక అభ్యంతరాన్ని తెలుపుటవిధిగాభావించితిని ఇదివరకు తెలిపిన నైతిక అభ్యంతరము యథావిధముగా నున్నదని మనవిచేయుచు మీచే నియమింపబడిన శ్రీ తిర్మలరావుగారికి జిల్లాకమిటీ చార్జి అప్పగించుటకు శ్రీ కల్లెన హనుమంతరావుగారికి లేఖవ్రాయుచున్నాము చిత్తగించవలెను

నోటు:-ఈసందర్భమున మనమధ్యజరిగినఉత్తరప్రత్యుత్తరములు పత్రికలలో ప్రకటనకిచ్చుటలో మీకేమి అభ్యంతరముండదని తలుస్తాను

మం, రామచంద్రరావు

శ్రీ మందుముల రామచంద్రరావుగారు
మహబూబునగరము జిల్లాకమిటీ
మాజీ అధ్యక్షులు

ఆర్యవర్యా!

నమస్కారములు

౧౧వ ఆంధ్రమహాసభ మహబూబునగరము జిల్లాకమిటీ ఎన్నికలు జరిపించి, జిల్లాకమిటీ స్థాపించుటకై నాకధికారమొసగినది, ఎన్నికలు జరుపుటకై పూర్వపు ఆఫీసుచార్జి తీసుకొనవలసినది అవసరము, కావున ఆఫీసుచార్జి తీసుకొనుటకై నేను శ్రీఅందుగుల తిరుమలరావుగారిని నియమించినాను. దయచేసి వారికి ఆఫీసుచార్జి ఇప్పించినచో కృతజ్ఞుడను.

ఇట్లు విధేయుడు

రావి. నారాయణరెడ్డి

ఆంధ్రమహాసభాధ్యక్షుడు

... ...

కుల్సుంపూరాదేవు, హైద్రాబాదు ౧౭-౯-౫౩

ఆంధ్రమహాసభాధ్యక్షులగు

శ్రీయుత రావి నారాయణరెడ్డిగారి సన్నిధికి,

నమస్కారములు

తేది ౧౬-౯-౫౩ నాటిలేఖ (ఈరోజు ౪ గంటలకు అందినది) ఈసందర్భములో ఆంధ్రోద్యమములో పుట్టి పెరిగినవాడు (౧౧)వ మహాసభాధ్యక్షులైన తమకో [illegible] అజ్ఞలోనవాడను.

కాని మీరు దయతో పంపిన మహాసభాతీర్మానాన్ని చదివినపిమ్మట మీరు సూచించినప్రకారం మీచే నియామకమైన వ్యక్తికి జిల్లాకమిటీఆఫీసు చార్జివప్పగించుట చట్టసమ్మతము,ఆచారసమ్మతం కాదని నాదృఢవిశ్వాసము- జిల్లాకమిటీచార్జి వప్పగింపుకొనే అధికారం నూతనంగా ఎన్నుకోబడిన జిల్లాకమిటీకే ఉంటుందిగాని ఎన్నికబడితే వారికిరాదు- యదార్థమైన ఆన్యాయం అధికారానికి చార్జి వప్పగించ నిరాకరించుటయు ఎంత నీతిబద్ధమో, అధికారములేనివారికి చార్జివప్పగించటము సహితము అంతకన్నా తక్కువకాని అవినీతియని నాఅభిప్రాయము. ప్రజాహిత సంస్థలయొక్క అధికారము ఆస్తి మొదలైనవి ఎవరిఆధీనములో నున్నను అవిన్యాసంగా (అమానతు) నేడుంటు నావల్ల న్యాసరక్షణా భంగం జరుగుతుందనే సాధ్యము అయినాయీలేఖ చూచిన తరువాత కూడా మీరు అవలంబించేచర్య సక్రమమని మీరుతలచినట్లయితే నాకుగల ఈ నైతిక అభ్యంతరాన్ని నిలవబెట్టుకుంటూ మీచే నియమింపబడిన లేక నియమింపబడనున్న వ్యక్తికిచార్జి వప్పగించగలను తుదిపరిష్కారము తెలుపగలరు-

నోటు:-ఒక నియమావళి ప్రతిపంపగలరు

విధేయుడు

మం. రామచంద్రరావు.

అన్నంవారి తోటలోవిందు

౨౦-౯-౫౩ కొత్తగూడెం

ఈరోజు సాయంత్రం ౬ గంటలకు అన్నం రత్నయ్యగారి తోటలో శ్రీమిట్టా లక్ష్మీనరసయ్య అడ్వకేటుగారి గౌరవార్థము విందు ఏర్పాటు చేయబడినది. అందులో సుమారు పాతికమందిపాల్గొనియుండిరి. ఈసందర్భమున శ్రీమిట్టా లక్ష్మీనరసయ్యగారుపన్యసించుచు, అడ్వకేటువృత్తియు ఆలోచనమైనదిగాదనియు, అఖిలభారత వ్యవసాయకార్మిక జనరల్ కార్యదర్శిగా నియమింపబడుటు గొప్పవిషయమనియు, ఈపదవిఆంధ్రులకు బహుఅరుదుగా దొరుకును గనుక అందరూ [illegible] కాబట్టివారికి దొరుకుట [illegible] విషయమని సెలవిచ్చిరి, [illegible] దొరికినందుకు శ్రీమిట్టా లక్ష్మీ నరసయ్యగారిని గౌరవించవలెను.

ఇట్లు

ఒకకాపు

ఇ ా ా ట ా తో

రాబోవునంతటిని ... పోషకకరమైనదిగను

ఆరోగ్యకరమైన ... తయారుచేయుడు



శిశువు యొక్క మృదువైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారిని అన్ని విధములైన శిశురోగములనుండి కాపాడును. పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్ని చోట్ల ... రకతుకు

తయారుచేయువారు:—

హైదారాబాదు కెమి ... అండ్ ఫార్మాస్యూటికల్ ... లిమిటెడ్

Khan andsons) హై ...

దగ్గును పూర్తిగా నయ ... కొనుటకు

ట్రేడ్ మార్కు

జాండువారి

... కోడి-వానక

1. ... దగ్గును నివారించును.
2. ... ఊపిరితిత్తుల ...
3. మరియు ... జబ్బులను ఆరోగ్యముగా ... చేయును.

జాండుఫార్మాస్యూటికల్ ... లిమిటెడ్ బొంబాయి.

... ఏజంట్లు

డి. జె. ఫార్మ ... కంపెనీ, సికింద్రరాబాదు

ప్రదర-సుధా ... (స్త్రీలకు వరప్రసాదిని)

ఈమందు వెంటువంటి తెలుపు, ఎఱుపు పచ్చని ప్రదర సంబంధములను రావ కూడను. నూతనమైనదైనా పురాతనమైనదైనా గ్యారంటీగ కుదుర్చును. ప్రైమం దును ఒక సారివాడిన విశేషగుణము తెలియగలదు. వెల రూ. 2-8-0

పుష్టి సుధా ...

మూత్రములో లేక స్వప్నములో వీర్యము పోవుచున్న చోసీచూర్ణము దానిని కట్టిప ... చేయును. ఎటువంటి పలచని ధాతువునుకూడ కుదిర్చి గట్టిగా ... సామర్థ్యము లేనివారికి యిది అమృతమువంటిది. వెల రూ. 2-8-0

ప్రొ ... పార్మసీ

... కాంత్ అండ్ బ్రదర్సు

... పాతబైక్‌రోడ్డు సికింద్రాబాదు.

వసంతకుసుమాకరము

మధుమేహ రోగులకు అమృతోపమానమైనది

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, మూత్రములో పోవుస్వేత ధాతువు, స్త్రీలకుసుమరోగము మొదలగు సర్వ మూత్ర నాళవ్యాధులను హరించి, శరీరములు లోహతుల్యముగా చేయును. ఒక నెలకు సరిపడుతులములందు రూ. 20 లు

ఇంకను మావద్ద వంగ, భస్మ, ... అరిష్ట, లేహ్యచూర్ణములు దొరకును. మా 150 రకములమందుల ... వైద్యసలహా ఉచితము

... అగ్రహారం, గుంటూరు.

వరంగలు ఏజంట్లు:- ... రామన్నపేట వరంగల్.

సికింద్రాబాదు ,, పి. ... 2922 నాలబజారు, సికింద్రరాబాదు.

వాడండి

"సింప్లెక్స్"

... బ్రాండు

GENUINE DOUBLEBOILED SIMPLEX OIL MILLS CO. BOMBAY LINSEED OIL

అన్నిచోట్ల అమ్మబడును—

... పెయింట్లు ... టర్పెంటైన్ మొదలగునవి.

సోల్ ఏజంట్లు—

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

31 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

ఫోన్ నెం. 1527

హానిమాన్ హోమియోపతిక్ దవాఖానా

... హైదరాబాదు-దక్కన్

సత్యమే జయమగును!! సర్వధరలు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములు గాగాని పొడి రూపముగాగాని అమ్మకమునకు సిద్ధముగానుండును మరియు కుటుంబ ఔషధముల పెట్టెలు చిన్నతోలుపెట్టెలు, జేబుపెట్టెలు హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును

Kahnandsons

స్త్రీలకు ఆరోగ్యము సౌభాగ్యజీవనమును

గలిగించును

... కర్పపాతం ... హిస్టీరియాను పోగొట్టు ...

శాంతిఅశోక

డాక్టరు పూట్ల పాపయ్య, ... గుజరాతీ స్టోర్సు, సుల్తానుబజారు ... దుకాణములు

శ్రీగణపతీస్,

జ్వరహారి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) ... సర్వజ్వరములను, ... ఔషధరాజము. వెల 1 ఔన్సు సీసా 1-4 రు, 1/- వి.పి. ... ప్రత్యేకము. ప్రతిపూరుకి ఏజంట్లు కావలెను ...

డాక్టరు పూట్ల పాపయ్య, శ్రీగణపతి ఔషధాలయము, ... గుంటూరుజిల్లా బ్రాంచి: చీరాల.

ఆనందమునిచ్చెడి ఆరోగ్యబీడి నే బ్రాండి

THRILINGA AROGYA BEEDI COMPANY KOTHAPALLI KARIMNAGAR NIZAM'S STATE (N.S.RLY) REGD. No. RAJARAM TRADE MARK

మ.ఘ.వ. నిజాం సర్కారు వారిచే నెం. 111 క్రింద రిజిష్టరు చేయబడినది. ... మా చిత్రములను చూచి కొనవలెను.

ఏజంట్లులేని ప్రతి దేశమునందును ఏజంట్లు కావలెను.

ది చీఫ్ ఆర్గనైజరు త్రిలింగ ఆరోగ్య బీడీకంపెనీ కొత్తపల్లి కరీంనగరు జిల్లా

ఏజంట్లు: హైదరాబాదు అండ్ సికింద్రాబాదు చుంచు సత్తెయ్య హైదరాబాదు-ద

,, ఆలేరు, జనగాం, భువనగిరియులకు బండారి ఆగయ్య. ఆలేరు

నవలలు-నాటకములు-కథలు

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమునువిడదర్చి చెప్పునది. సరస్వతీగ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు, 25 కథలపుస్తకములు అందముగా తేరయినవి. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి

డా. జె. సి. ఘోష్, ఎం. ఎ
ఎఫ్, సి, ఎస్, (లండను) ఎం, బి, ఎస్, (అమె)
ఆయుర్వేదశాస్త్రి, భాగల్పూర్ కాలేజీలో
పూర్వము రసాయనిక శాస్త్రాచార్యులు

ప్రకటన

16-1-1944 నుండి శ్రీవారు ... ఫార్మసీ, రేపల్లె (గుంటూరుజిల్లా) వారిని మద్రాసు ... మా సోల్ ఏజంట్లుగా ఏర్పాటుచేసినామని సంతోషముతో తెలుపుచున్నాము.

కనుక, మా ప్రోత్సాహకులు, వీజంట్లు, గ్రాహకులు, ... సహకారము చేయుదురుగాక యని కోరుచున్నాము.

మా ప్రోత్సాహకుల కందరికి ... క్రింది ఔషధములను ... తగ్గించినాము

మృతసంజీవని	11 ఔన్సులు	3-0-0	శారిబాదిసరస	8 ఔన్సులు	1-8-0
మృతసంజీవని	22 ,,	5 8-0		16 ,,	4-13-0
చ్యవనప్రాశ	1 సేరు రు 6 అర్ధసేరు రు 3 పావుసేరు 1-8-0			24 ,,	4-2-0

ఆరు ఆసవములు, అరిష్టములు 3 ఔన్సులబుడ్డి 1-2 0. 16 ఔన్సులు 2-0-0 24 ఔన్సులు రు 2-14-0. వీటిలో కర్పూరారిష్ట, దశమూలారిష్ట కస్తూరి, ... 6 సం॥ పాతవిచేరవు

సాధనౌషధాలయము

ఢక్కా (బెంగాల్)

ప్రఖ్యాతివహించినఆయుర్వేదౌషధాలయము

Vol. 19 — No. 17

గోలకొండ పత్రిక

3—7—1944

BEST MEDIUM FOR ADVERTISEMENT

బహదూరుఖానుగారి కళేబరం వద్ద

మ.ఘ.వ.నిజాంగారి సంతాపవాక్యాలు

మా నగరసంచికలో శ్రీవారి వాక్యాలు తప్పుగా ముద్రించినందున విచారము తెలుపుతూ మరల వాటిని సవరించి యిప్పుడు ప్రకటించుచున్నాము. (గో-ప)

శ్రీ నిజాం ప్రభువుగారు బహదూరుఖాను కళేబరము చూచి ఆకస్మికముగా —ఆ అమర్దాదు నాడు ఇట్లు సెలవిచ్చిరి,

"ఇతడు తనజాతికి తనమతానికి చేసినసేవ శాశ్వతముగా సజీవముగా నుండగలదు. ఇతనికి మారు లభించలేదు. అనేక శతాబ్దాలపాటు ప్రపంచం రాత్రింబగళ్లు తిరుగుతూ యుట్టివాని నొకనిని పుట్టించుచు ఇతడుసేవల్ల జాతిలో అందరికిన్ని ప్రీతిపాత్రుడైనాడు. మూడేండ్ల నాడే ఇతని ఆరోగ్యము చెడియుండెను. నీవు ఇట్లు అత్యధిక శ్రమచేయరాదు సుమా అని అప్పుడే చెప్పియుంటిని

(చుట్టుమూగినవారిని చూచి) ఇక మీ అందరికిని ఒకే ని అవసరం, బహదూరుయార్జంగు సేవ విలువను గ్రహించుడు. అతనిని మరిచిపోవద్దు. (శవమును చూచి) రోగ లక్షణ మేదియు లేదు, అతడు నిజముగా నిద్రించుచున్నట్లే కనిపించుచున్నాడు. ఇతని గుణగణా లెంత రెరిగి నాకు పుర రుక్తి అనవసరము, ఇది పోవలసినవాడు కాడు. మీరందరు అందరూ చస్తారు కాని అకాలమరణము సంతాపహేతువు (మళ్లీ చుట్టు మూగినవారితో) ఇతడు వదలిన పనిని సజీవంగా ఉంచండి. ఇతడు మొదలుపెట్టినదానిని పూర్తి చేయుడు, ఇతడు తనమతానికి తన ముస్లింవర్గానికి చాలా గొప్పసేవ చేసినాడు. (హాశిమలీఖాను గారిని చూచి) ఇతడెట్లు చచ్చెను అని వివరాలను అడిగి తెలుసుకొనిరి,

మ. ఘ. వ. ప్రభువుగారు మరునాటి సుబేదక్కన్ పత్రికలో అతని మృత్యుతిథి వచ్చునట్టి ఫార్సీ పద్యాన్ని వ్రాసి ప్రకటించినారు, దానికింద ఫార్సీలో ఇట్లు వ్రాసినారు, "నిస్వార్థముగా అతడు తనజాతికి తనమతానికి చేసినసేవ ప్రశంసాపాత్రము. అతడు ప్రభువుకు రాష్ట్రానికి పారంపర్యభక్తిని చూపినాడు, దేవుడతనిని అను గ్రహించుగాక. మరొక మాట మీమున్నది "ప్రిన్సు ఆఫ్ బరారు" సూక్ష్మ కోక ప్రకటనకి అతనియింటికి వెళ్ళితిమి "జూనియర్ ప్రిన్సు" అస్వస్థతవల్ల రాజాలక పోయెను.

గమనిక: అతనివాగ్గీకు మరియు బిరుదుల వివరాల వివ[illegible] కాని దేవునికి అంగీకారము కాలేదు అయినదేమో అయినది మేము వాగ్గీకు బిరుదులేమీ లేకుండనే కీర్తిశేషునిగా తెలిసియుండెను."

బేగం బహదూర్ ఖాన్ సౌభాగ్యవతి

స్వీయకథనము

బహదూర్ యార్జంగుగారి మరణదినమునాటి యుదంతమునుగురించి ఆశరభార్య యగు బేగం గారొక్క పత్రికలో ప్రకటించినారు

"మధ్యాహ్నం నేను నాసర్యార్జంగుకలిసి భోజనము చేసితిమి తర్వాత వారు ఆలపాటు ప్రశాంతముగా నిద్రించిరి, నేనున్నూ నిద్రపోతిని [illegible] మెలకువవచ్చెను, నాసర్యార్జంగ్ బట్టలతో [illegible] పిల్లగా బయటకు వెళ్లుచుండగా తామపుడే ఇవుచున్నానని అంటిని.అతే అప్పుడే [illegible] మధ్యాహ్నము కొంచెము [illegible] చెప్పుచుండిరి [illegible]

[illegible]

"గమనింపదగిన సంగతి"

మ. ఘ. వ. నిజాంగారి పరామర్శ

మ. ఘ. వ. నిజాంగారు బహదూర్ ఖాన్ గారి మృతినిగూర్చి యిట్లు ౨౮-౬-౫౩ నాటి సుబేదక్కన్లో వ్రాసినారు.

"చనిపోయినవారికై శోకం ఒకమారే దుఃఖించుట, గడియగడియకు తలచుకొని తలచుకొని ఏడ్వరు, ఇది దుర్బలహృదయులపని. ఇదిపాపకర్మ సమయమంగాదు, ఓపికపట్టే సమయమిది,

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు (బహదూరుఖాన్) ఏపనిని ప్రారంభించియుండెనో, ఏది అసంపూర్తిగా ఉండిపోయినదో దానిని ధైర్యముతో స్థైర్యముతో పూరించవలెను. బేగం బహద్దరుయార్జంగు ముస్లిములకు ఇదేమాట చెప్పినది. అది చాలా అర్థవంతమైనది, ఆ ప్రకారము చస్తే మృతుని ఆత్మ నెమ్మదియుండును, అతని ఆత్మకు శాంతియుండును. అతను బహుపరాసతో నాటిన మొక్క వాడిపోగూడదు, ముస్లింలకుశ్రద్ధ, త్యాగంచేసి దానిని పెంచవలెను. ఉద్దేశము నెరవేరునట్లు కృషిచేయుటకిది సమయము."

ఇత్తెహాదు అధ్యక్షుడు

నవ అధ్యక్షుడు

మౌల్వీ బహదూర్ ఖాన్ గారు చనిపోయిన తర్వాత ఆయన స్థానములో మరొకని ఇత్తెహాదుల్ ముస్లిమీన్ మజిలిస్ అధ్యక్షునిగా ఎన్నుకొనుటకు అప్పుడే వివాదాలు బయలుదేరినవి. కొందరు అబుల్ హసన్ సయ్యదలీగారిని చేర్కొన్నారు. కొందరు ఫజల్ హుసేన్ గారిని (వరంగల్ వకీలు) చేర్కొన్నారు. వారిలోని లోపాలను కూడా చర్చించినారు. ఈ విషయమునుపై మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ౨౬ అమర్దాదునాటి సుబేదక్కన్ పత్రికలో ఇట్లు వ్రాసినారు. "పార్టీ పత్రికలో వచ్చిన చర్చలతో ప్రభుత్వానికేమిన్నీ సంబంధము లేదు ఇది ప్రైవేటుపని [illegible] బాహదరీత్వ ప్రతిభాగుణాలతో పుట్టుతాడో అది అతని హృదయమునకు పరిమితమై యుండును. కాలపరిస్థితులనుబట్టి చనిపోయినవారి పనిని బట్టి తగినట్లుగా ఆచరించవలెను:

ఏయుద్దరిని గూర్చి చర్చలు జరుగుచున్నవో వారు తమ తమ స్థానాలలో అర్హులైనవారే, తెలివిగలవారే, తమహద్దువరకు "పాలిటిక్సు" కూడా అర్థముచేసుకొంటారు. "పబ్లికు"లో కూడ కొంచెము కొంచెము గౌరవము [illegible] మృతుడు వీరిని బాగా యెరిగియుండెను. వీరిని గౌరవించుచుండెను. సామాన్యముగా ఇప్పుడు పరస్పరం వివాదపడగూడదు. చాలా మెల్లగా ఆలోచనలుచేసి ఫలితార్థం తెల్పుకో వలసిన కాలమిది. ఇప్పుడు సాలంబా [illegible] కొనసేవలేదు, అటుకాక ఏపని అసంపూర్తిగా ఉండిపోయినదో దానిని బలేవాపగా తెలివితో సాగించవలెను. అది ముస్లింజాతి యొక్క హక్కులను రక్షించుటకై యున్నది.

ఈ కారణంచేత తెలివిగలవారిద్దరు యేదు [illegible] స్వార్థమును వదలుకొని అంత రమైన విప్లవము చేయకుండా కట్టిపెట్టవలెను.

[illegible]

బహిరంగసోదా జుగాలు

[illegible]

బహదూర్జంగ్ మసీదు

ఇస్లామియా కాలేజి

ఖాయదేమిల్లత్ స్మారకాలు

౨౫ అమర్దాదు నాడు నగరములో శ్రీ. నే బహదూర్ ఖాన్ గారి విషయమై దుఃఖ భ్రమణసభ. మృతుని ఒక మసీదుకట్టించుటకు ఇస్లామియా టెక్నికల్ కాలేజి స్థాపించుటకు కోరియుండెను వాటినిప్పుడు అతనిస్మారకంగా స్థాపించవలెనని సభలో తీర్మానించిరి. మెహమూదు బహదూరుగారు తాము కాలేజిబంగ్లాను కట్టించి ఇచ్చుటకు వాగ్దానం చేసిరి. హాందమియా అనువాదము టెక్నికల్ సామానులను తెప్పించి యిత్తునని. [illegible] మహమ్మదుఖానుగారు ౨౦౦౦ దాకాలు [illegible] సయ్యదలీ ౫౦౦ రూ. [illegible] ౫౦౦ రూ. ప్రకారం చందాలు వేసిరి.

రెసిడెంటు సానుభూతి

[illegible]

తెల్లజాతి పొగరుబోతు

తగిన శాస్తి

[illegible]

గడ్డితినండి! గడ్డి

[illegible]

ఈ లక్షణములు నీకున్నవా?

౧. బట్టతలగా నుండక దట్టమగు రోమములు కలిగి యుండవలెను
౨. శిరస్సు పొందికగా ప్రక్కలకు వాలియుండక నిక్కగా నుండవలయును.
౩. నుదురు నుదరిలు [illegible] నుండ వలయును.
౪. నొసలు ఎత్తుగాను, కఠినముగాను, ఉండ కూడదు.
౫. కండ్లు స్వచ్ఛముగాను, నిర్మలముగాను, ఎర్రని జీరలు అనగా రక్తనాళములు కనబడనివిగను ఉండవలయును.
౬. కని గ్రుడ్లు [illegible] దృష్టిమాంద్యములేక, [illegible] ప్రకాశము కలిగి యుండవలయును.
౭. కనుబొమ్మలు, కనురెప్పలు, ఉబ్బి యుండ కూడదు,
౮. కణతలు, కండ్లు గుంటలు పడ కూడదు.
౯. కనురెప్పలు ముక్కు కొన పెదవులు నలుపెక్కరాదు.
౧౦. నోరు వడమరస్పర [illegible] పెదవులు లావెక్క గూడదు.
౧౧. [illegible] గులాబి రంగు కలిగి యుండ వలయును.
౧౨. కంఠము మిక్కిలి పొడవుగాక, మిక్కిలి పొట్టిగాక [illegible] లావుండ వలయును. మరియు ప్రక్కలకు ఒరిగియుండక దేహమునకు మధ్యగా నుండ వలయును.
౧౩. రొమ్ము విశాలంపు తేలి యుండ వలయును.
౧౪. ఉదరము [illegible] నుండ వలయును.
౧౫. స్త్రీలు స్తనములు మిక్కిలి పెద్దవిగా గాని లేక అసలు ఎండిపోయినగాని ఉండక [illegible] కలిగి యుండ వలయును.
౧౬. [illegible]
౧౭. [illegible] స్థితి స్థాపక గుణము (సాగుడు గుణము) కలిగి మృదువుగా నుండ వలయును
౧౮. దేహమంతయు ఏవిధమగు మచ్చలులేక చర్మమంతయు ఒకే రంగు కలిగి యుండ వలయును.
౧౯. [illegible] లోనై యుండ వలయును
౨౦. ఆకలి, కాల నిత్యము తిను స్వాభావికాహారముతోనే తృప్తిపొంద వలయును, మరియు భుజించిన పదార్థములు లోపల జీర్ణమగు చున్నట్లు తెలియకుండగనే జీర్ణమగుచుండ వలయును.
౨౧. మూత్రము, తెలుపు పసుపు రంగుకలిగి యుండ వలయును. ; మలమును నప్పుడు ఏవిధమగు బాధకాని తనకు తెలియ తగినంత వేడికాని యుండ కూడదు-
౨౨. మలము గల్లగాటులేక మిక్కిలి గట్టిగానుండక దుర్గంధము లేనిదిగా నుండ వలయును, మరియు [illegible] పశ్చాత్తాపము చేసికొను నవసరముండకూడదు.
౨౩. గోళ్లుచిప్పగాకాని తెల్లగాకాని [illegible] యుండక గులాబి రంగుకలిగి యుండ వలయును.
౨౪. వెంట్రుకలు మెరయు ప్రదేశమంతయు దట్టమగు రోమములు కలిగి యుండ వలయును.
౨౫. నిద్రమగును ప్రశాంతముగాను కలలు మొదలగు [illegible] లేకుండ యుండ వలయును మరియు ఉదయమున లేచినవెంటనే బడలిక గాను బుద్ధిమాంద్యముగాను ఉండక చైతన్యవంతముగాను, ఉత్సాహముగాను ఉండ వలయును,

ఈ పైన చెప్పబడిన లక్షణములందేది యైన నుండక వానికి విరుద్ధములగునవి గోచరించిన అనారోగ్యమునకు సూచనయని తెలిసికొని వెంటనే ఆరోగ్యభాగ్యమునకై ; తగుకృషిచేసి జీవితమును సార్థకము గావించు కోవలెను.

వివరములకుగాను ౬ అణాల పోస్టు బిళ్ళలు పంపిన నివేదిక పంపబడును.

శ్రీయోగాశ్రమము, ముసలతోట

రేపల్లె తాలూకా గుంటూరుజిల్లా
